నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
07.
29 నవంబర్ 2023
పేజీలు 8

**గ్రోక్**

టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ నేతృత్వంలోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) స్టార్టప్ కంపెనీ 'ఎక్స్ ఏఐ' తొ లి ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'ను నవంబర్ 5న ఆవిష్కరించింది. 'చాట్ జీపీటీ'కి పోటీగా దీన్ని రూపొందించారు. 'ఎక్స్‌ఏఐ' ప్రారంభమైన 8 నెలల్లోనే చాట్‌బాట్‌ను తీసుకురావడం విశేషం. ఇది ప్రాథమిక దశలోనే ఉండటం వల్ల అమెరికాలో కొంతమంది యూజర్లకు మాత్రమే పరిమితం చేశారు. ప్రస్తుతం దీని నెలవారీ సబ్‌స్క్రిప్షన్ చార్జీ 16 డాలర్లు (రూ.1330).

# కుటుంబ నిర్మాణపరంగా ప్రతివ్యక్తికి మొదటి బంధువు?




1. ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త జె.హెచ్. హట్టన్ వివరణ ప్రకారం కులం లక్షణం
ఎ) అంతర్ వివాహ సమూహం
బి) కుల సమూహాల మధ్య ఆహార పానీయాలు, సహపంక్తి భోజనాల విషయంలో ఆంక్షలు
సి) కులక్రమానుగత శ్రేణి తప్పని సరికాదు
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి, సి

2. భారతదేశంలో 'కులం, జాతి' అనే గ్రంథాన్ని రచించినది ఎవరు?
1) ఎం.ఎన్. శ్రీనివాస్
2) జి.ఎస్. ఘుర్యే
3) జె.హెచ్. హట్టన్
4) డి. ఎన్. మజుందార్

3. భారతదేశంలో కులం (Caste in india) అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జె.హెచ్. హట్టన్
2) శరత్‌చంద్ర రాయ్
3) అబే దుబాయిస్
4) నెస్ ఫీల్డ్

4. వృత్తిపరమైన వారసత్వం, అంతర్ వివాహం, స్థానిక సముదాయ క్రమశ్రేణిలో ఒక ప్రత్యేకమైన అంతస్తును కలిగి ఉన్న సమూహమే కులం'. అని పేర్కొన్న సామాజిక శాస్త్రవేత్త?
1) ఎం.ఎన్. శ్రీనివాస్
2) సి.హెచ్.కూలే
3) డి.ఎన్. మజుందార్
4) లూయిస్ డ్యూమాంట్

5. కులవ్యవస్థకు సంబంధించి ఎం.ఎన్. శ్రీనివాస్ రచనలు?
ఎ) కూర్గులలో సమాజం, మతం
బి) ది రిమంబర్డ్ విలేజ్
సి) ఆధిక్య కులం
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి, సి

6. జాజ్‌మాని విధానాన్ని ఒక రకమైన ఫ్యూడల్ విధానంగా పేర్కొన్న సామాజిక శాస్త్రవేత్త?
1) బీడల్‌మన్
2) విలియం వైజర్
3) జె.ఎస్. వర్మ
4) విలియం డానియల్

7. ఆధిక్యకులం, వ్యక్తుల ఆధిక్యం వంటి భావనలను ఎస్.సి. దూబే తెలంగాణలోని ఏ గ్రామాన్ని అధ్యయనంచేసి వివరించాడు?
1) జగిత్యాల 2) షాద్‌నగర్
3) శంకర్‌పల్లి 4) గంగదేవిపల్లి

8. సమాజంలోని ఆర్థిక వ్యవస్థను ఆధారం చేసుకొని వ్యక్తుల్లో ఏర్పడిన అసమానతయే సామాజిక స్తరీకరణకు మూలమని పేర్కొన్న వారు?
1) కారల్ మార్క్స్ 2) ఏంగెల్స్
3) మావో 4) లెనిన్

9. సామాజిక స్థిరీకరణ రూపం కానిది?
1) కులం 2) సామాజిక వర్గం
3) ఎస్టేట్ 4) మతం

10. జతపరంచండి?

| గ్రంథం | రచయిత |
|---|---|
| ఎ) భారతదేశంలో కులం, జాతి | 1) ఎస్.సి. దూబే |
| బి) భారతదేశంలో కులం, చరిత్ర | 2) ఎస్.వి. కేట్కర్ |
| సి) కులవ్యవస్థ, దాని పర్యావసనాలు | 3) జి.ఎస్.ఘుర్యే |
| డి) ఇండియన్ విలేజ్ | 4) లూయిస్ డ్యూమాంట్ |

సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-2, బి-4, సి-1, డి-3

11. పురుషుడికి ద్వితీయ ప్రాధాన్యం ఉన్న కుటుంబం?
1) పితృస్వామ్య కుటుంబం
2) మాతృస్వామ్య కుటుంబం
3) సమష్టి కుటుంబం
4) వైవాహిక కుటుంబం

12. రోమన్ పదమైన ఫేములస్ నుంచి ఆవిర్భవించిన ఆంగ్ల పదమైన ఫ్యామిలీ అర్థం?
1) యజమాని
2) సేవకుడు
3) బాధ్యతగల వ్యక్తి
4) సమాజ నియమాలు పాటించే వ్యక్తి

13. వ్యక్తి జన్మించిన కుటుంబాన్ని ఏమని పిలుస్తారు?
1) వ్యష్టి కుటుంబం
2) జన్మప్రాప్త కుటుంబం
3) ఏకరక్త కుటుంబం
4) ప్రాథమిక కుటుంబం

14. ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త మోర్గాన్ వివరణ ప్రకారం కుటుంబ పరిణామ క్రమంలో మొదట ఏ రకమైన కుటుంబ వ్యవస్థ ఆవిర్భవించింది?
1) మాతృస్వామిక కుటుంబ వ్యవస్థ
2) పితృస్వామిక కుటుంబ వ్యవస్థ
3) ఉమ్మడి కుటుంబ వ్యవస్థ
4) సంక్లిష్ట కుటుంబ వ్యవస్థ

15. భారతీయ సమాజంలో కుటుంబం రకం?
ఎ) మాతృస్వామ్య కుటుంబం
బి) పితృస్వామ్య కుటుంబం
సి) ఉమ్మడి కుటుంబం
డి) ప్రాథమిక కుటుంబం
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, డి 4) ఎ, బి, సి, డి

16. మాండెల్ భమ్, కులకర్ణిసేన్, ఐలిస్‌రాస్ వంటి సామాజిక శాస్త్రవేత్తలు ప్రతిపాదించిన అనైక్యత సిద్ధాంతం ప్రకారం భారతదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విన్నం కావడానికి కారణం కాని అంశం?
1) పారిశ్రామికీకరణ, పట్టణీకరణ
2) ఆధునిక విద్యా వ్యవస్థ ప్రభావం
3) గ్రామీణ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు
4) వివాహం, విడాకుల పరంగా రూపొందించిన చట్టాల ప్రభావం

17. పుత్రుడికి అతని జన్మ కారణంగా తన తండ్రి వంశంలో ఉన్న పూర్వీకుల ఆస్తిలో భాగస్వామ్యం కల్పించిన మితాక్షర సంప్రదాయం ఉన్న రాష్ట్రం?
1) కేరళ 2) పశ్చిమ బెంగాల్
3) రాజస్థాన్ 4) గుజరాత్

18. స్టేట్‌మెంట్స్
ఎ) కేరళలోని నంబూద్రి బ్రాహ్మణ కుటుంబం పితృస్వామ్య కుటుంబం
బి) కేరళలోని నాయర్ కుటుంబం మాతృస్వామ్య కుటుంబం
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ సరైంది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైంది
3) ఎ, బి రెండూ సరైనవి
4) ఎ, బి, రెండూ తప్పు

19. పాశ్చాత్య దేశాల్లో కుటుంబ వ్యవస్థ బలహీన పడటం వల్ల దాదాపు ఎంత శాతం మంది పిల్లలు సింగిల్ పేరెంట్‌తో జీవిస్తున్నారు?
1) 30 శాతం 2) 40 శాతం
3) 50 శాతం 4) 60 శాతం

20. భారతదేశంలో మాతృస్వామిక కుటుంబాలు కేరళతోపాటు ఏ రాష్ట్రంలో ఎక్కువగా కనపడతాయి?
1) మిజోరం 2) మేఘాలయ
3) మణిపూర్ 4) త్రిపుర

21. వివాహ వ్యవస్థ పరిణామక్రమాన్ని వివరించే హిస్టరీ ఆఫ్ హ్యూమన్ మ్యారేజ్ అనే గ్రంథాన్ని రచించింది?
1) వెస్టర్ మార్క్ 2) ఆస్కార్ లెవీ
3) మలినోస్కి 4) మజుందార్, మదన్

22. భారతదేశంలో ముస్లింలతోపాటు బహుభార్యత్వాన్ని పాటిస్తున్న గిరిజన తెగలు?
1) నాగా, గోండ్, కోయ
2) నాగా, గోండ్, బైగా
3) ఖాసీ, నాగా, ఎరుకల
4) నాగా, జైంతియ, బంజార

23. హిందూ సంప్రదాయం ప్రకారం యజ్ఞయాగాలతో పౌరోహిత్యం వహించే పురోహితునికి తన కుమార్తెనిచ్చి జరిపే వివాహం?
1) బ్రాహ్మణ వివాహం
2) ప్రజాపత్య వివాహం
3) దైవ వివాహం
4) అసుర వివాహం

24. ముస్లిం పురుషులు విడాకులు పొందడానికి అనుమతినిచ్చిన చట్టం?
1) షరియత్ చట్టం 1937
2) పర్సనల్ లా యాక్ట్ 1939
3) షరియత్ చట్టం 1948
4) ఇస్లామిక్ చట్టం 1956

25. మ్యారేజ్ అండ్ ఫ్యామిలీ ఇన్ ఇండియా అనే గ్రంథాన్ని రచించింది?
1) కిమ్ కపాడియా 2) ఎలాన్ మస్క్
3) ఎన్. సి. సర్కార్ 4) మారన్ జోషి

26. క్రైస్తవుల్లో బహువివాహాలను నిషేధించిన చట్టం?
1) ది ఇండియన్ క్రిస్టియన్ మ్యారేజ్ యాక్ట్ 1872
2) ది ఇండియన్ క్రిస్టియన్ స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ 1972
3) ది ఇండియన్ క్రిస్టియన్ స్పెషల్ రిస్ట్రిక్షన్ యాక్ట్ 1870
4) ది ఇండియన్ క్రిస్టియన్ స్పెషల్ ప్రొటెక్షన్ యాక్ట్ 1875

27. భారతీయ విడాకుల చట్టం 1896 ప్రకారం సరైన అంశం?
ఎ) విడాకులు తీసుకునే భార్యాభర్తలు తప్పనిసరిగా హిందూమతానికి చెంది ఉండాలి.
బి) విడాకులు తీసుకునే భార్యా లేదా భర్త ఇద్దరిలో కనీసం ఎవరైనా ఒకరు క్రైస్తవ మతానికి చెంది ఉండాలి
సి) విడాకులు తీసుకునే భార్య లేదా భర్త ఇద్దరూ ఇస్లాం మతానికి చెంది ఉండాలి
4) కులాంతర వివాహం చేసుకున్న భార్య భర్త విడాకులు పొందవచ్చు

28. ఆశీర్వాదంతో కూడిన ఉత్సవం తప్పనిసరిగా ఉన్న వివాహం ఏ మతస్థుల్లో కనబడుతుంది?
1) హిందూ మతం 2) క్రైస్తవ మతం
3) ఇస్లాం మతం 4) పార్శీమతం

29. కులాంతర, మతాంతర వివాహాలు ఆమోద యోగ్యమని పేర్కొన్న చట్టం?
1) స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ 1872
2) హిందూ మ్యారెజ్ యాక్ట్ 1872
3) ఇంటర్‌క్యాస్ట్, ఇంటర్ రిలీజియన్ మ్యారేజ్ యాక్ట్ 1872
4) ఇండియన్ మ్యారెజ్ యాక్ట్ 1872

30. సమాంతర పిత్రీయ సంతతి వివాహాలు ఏ దేశాల్లో కనబడుతున్నాయి?
1) భారతదేశం, పాకిస్థాన్ శ్రీలంక
2) అరబ్‌దేశాలు, పాకిస్థాన్, భారతదేశం
3) ఆసియాదేశాలు, ఆఫ్రికా ఖండం
4) చైనా, రష్యా, కజికిస్థాన్

31. బంధుత్వమనే పదాన్ని మొదటిసారిగా 1861లో సర్‌హెన్రీమెయిన్ ఏ గ్రంథంలో ఉపయోగించాడు?
1) ప్రాచీన సమాజం
2) ప్రాచీన చట్టం
3) ప్రాచీన సంప్రదాయాలు
4) ప్రాచీన జీవన విధానం

32. బంధుత్వం స్టేట్‌మెంట్స్
ఎ) రక్త సంబంధం ద్వారా సంక్రమిస్తుంది
బి) వైవాహిక సంబంధం ద్వారా సంక్రమిస్తుంది
సి) సామాజిక ఆమోదంతో, చట్టబద్ధంగా దత్తత తీసుకోవడం వల్ల సంక్రమిస్తుంది
డి) ఆస్తి సంక్రమణ ద్వారా సంక్రమిస్తుంది
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

33. మెక్‌లెనన్ 1865లో రచించిన ఏ గ్రంథంలో మాతృవంశీయ సంబంధాలను పరిశీలించి బంధుత్వ ప్రాముఖ్యతను వివరించాడు?
1) ఆదిమ వివాహం
2) ఆదిమ చట్టం
3) ఆదిమ సమాజం
4) ఆదిమ బంధుత్వం

34. ఒక వ్యక్తి మరొక వ్యక్తితో మాట్లాడుతున్నప్పుడు మరో బంధువు గురించి చెప్పేటప్పుడు ఉపయోగించే బంధుత్వ పదాన్ని ఏమంటారు?
1) సంబోధనా పదం
2) వివరణాత్మక పదం
3) అన్వయ పదం
4) అనువర్తన పదం

35. బంధుత్వ పరిభాషలో అతి దగ్గరి సంబంధం ఉన్న బంధువులకు ఉపయోగించే రెండు ప్రాథమిక పదాలు కలిసి ఏర్పడే పదం?
1) ద్వితీయ పదం
2) తృతీయ పదం
3) వ్యుత్పన్న పదం
4) సంక్లిష్టపదం

36. ఒకే పదాన్ని బంధు వర్గంలో ఒకరి కంటే ఎక్కువ మందికి ఉపయోగిస్తే ఆ పదాన్ని ఏమంటారు?
1) సూచిక పదం 2) వర్గాత్మక పదం
3) అన్వయ పదం 4) సంబోధనా పదం

37. కుటుంబ నిర్మాణ పరంగా ప్రతివ్యక్తికి మొదటి బంధువు?
1) తండ్రి 2) తల్లి
3) జీవిత భాగస్వామి
4) తోబుట్టువు

38. స్టేట్‌మెంట్స్
ఎ) ప్రతివ్యక్తికి తన జీవిత కాలంలో 8 మంది ప్రాథమిక బంధువులుంటారు
2) ప్రతివ్యక్తికి తన జీవిత కాలంలో 33 మంది ద్వితీయ బంధువులుంటారు
3) ప్రతి వ్యక్తికి తన జీవితకాలంలో 136 మంది తృతీయ బంధువులుంటారు
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి, సి

39. వైదొలగు నడవడి అనే బంధుత్వ ఆచరణ బంధు సమూహంలో ఆగమ్య గమన సంబంధాలు ఏర్పడకుండా నిరోధిస్తుందని పేర్కొన్న శాస్త్రవేత్తలు
1) సిగ్మండ్ ఫ్రాయిడ్ , ఎడ్మండ్ లీచ్
2) జేమ్స్ ఫ్రేజర్, సిగ్మండ్ ఫ్రాయిడ్
3) జేమ్స్ ఫ్రేజర్, డర్క్‌హైమ్
4) సిగ్మండ్ ఫ్రాయిడ్ మలినోస్కి

40. సంతాల్ వంటి తెగల్లో భార్య భర్తను నేరుగా పిలవకుండా నేరుగా మాట్లాడకుండా కొడుకు పేరుతో పిలవడాన్ని ఏమంటారు?
1) కుహనా ప్రసూతి
2) సంకేత సంబోధన
3) వైదొలగు నడవడి
4) పితృస్వాధికారం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3 | 2-2 | 3-1 | 4-1 |
| 5-4 | 6-1 | 7-2 | 8-1 |
| 9-4 | 10-3 | 11-2 | 12-2 |
| 13-2 | 14-1 | 15-4 | 16-3 |
| 17-2 | 18-3 | 19-2 | 20-2 |
| 21-1 | 22-2 | 23-3 | 24-1 |
| 25-1 | 26-1 | 27-2 | 28-4 |
| 29-1 | 30-2 | 31-2 | 32-3 |
| 33-1 | 34-3 | 35-3 | 36-2 |
| 37-3 | 38-3 | 39-2 | 40-2 |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

